సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 04 | గురువారం | 03.04.2025

# రేణుక అక్కకు లాల్ సలాం..





## మావోయిస్టు నాయకురాలికి కన్నీటివీడ్కోలు

## ఎరుపెక్కిన కడవెండి

## నివాళులర్పించిన నేతలు

విప్లవ గానాలు, నినాదాలతో చారిత్రక పల్లె కడవెండి దద్దరిల్లింది. భాను పార్థివదేహానికి వేలాది మంది కన్నీటితో తుది వీడుకోలు పలికారు. శోభాయాత్ర ఎర్రటి ఎండలోను కనుచూపు మేరా ఎర్ర జెండాల నీడలో సాగింది. కామ్రేడ్ భానుకు జోహార్లంటూ పెద్ద ఎత్తున అక్కడకి వచ్చిన విప్లవకారులు, ప్రజలు నినాదాలు చేశారు. ఎర్రజెండాలతో గ్రామం నిరుపెక్కగ.. కామ్రేడ్ భానక్క జోహార్ లంటూ ప్రతి ఒక్కరూ నినదించారు. ప్రజా సేవకురాలు శోభాయాత్ర ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టింది. భానుకు దహన సంస్కారాలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు ప్రజానీకం..

- పాలకుర్తి, మన చౌరాస్తా



మరిన్ని ఫొటోలు, వార్త 2వ పేజీలో...



# రేణుకకు కన్నీటివీడ్కోలు

**పాలకుర్తి, మన చౌరస్తా :** పోలీసుల ఎదురు కాల్పుల్లో చత్తీస్‌గఢ్ లో మృతి చెందిన మావోయిస్టు అగ్ర నాయకురాలు రేణుక అలియాస్ చైతు మృతదేహం బుధవారం ఉదయం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండకి చేరుకుంది. రేణుక అక్క పార్థివ దేహానికి రాజకీయ, స్థానిక, సామాజిక, బడుగు బలహీన వర్గాలతో పాటు రెడ్ ఫ్లాగ్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వేలాది మంది అభిమానులతో పల్లెలో అంతిమయాత్ర సాగింది. జోహార్లతో నినాదాలు మారుమ్రోగాయి. విప్లవ గానాలతో కడవెండి



మారుమోగింది. ఆమె నమ్ముకున్న ఎర్రజెండాని కడవరకు తీసుకుపోతామని పలువురు వక్తలు , నాయకులు ప్రతిన బునారు. మార్క్సిజం, లేని నిజం, మావో ఆలోచన విధానం వర్ధిల్లాలని నినదించారు. సమసమాజ స్థాపనకు పోరాటం చేస్తామన్నారు. ఉరికొయ్యాలు, చెరసాలలో విప్లవాలను ఆపలేవన్నారు. అరచేతిని అడ్డుపెట్టి విప్లవాలని ఆపలేమన్నారు. ఎన్ని ఎన్‌కౌంటర్లు చేసిన మళ్లీ విప్లవ బీజాల మొలకెత్తుతాయని, విప్లవానికి సావు లేదని నినదించారు. ఆమె విప్లవ జీవితాన్ని వెయ్యినోళ్ల కొనియాడారు. అంతిమయాత్రలో మాజీ మంత్రి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి దొంతి రాజేష్ కన్నా, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.


















Local News



# సన్న బియ్యంతో పేదలకు మరింత లబ్ధి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ పంచాయతీ పరిధిలోని రేషన్ దుకాణం అలాగే జిల్లా కేంద్రంలోని గుల్లగడ్డలోని రేషన్ దుకాణాలలో (షాప్ నంబర్ 9) ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అలాగే లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తహసీల్దార్ హుస్సేన్, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రేషన్ డీలర్లు ఎల్లయ్య, అబ్బాస్, డీటీ సీఎస్ శ్రీనివాస్, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ పాఠశాలలలో జరుగుతన్న పది పరీక్షల సరళిని కలెక్టర్ రిజ్వాన్ బాషా బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని పేర్కొన్నారు. అదే విధంగా ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. బుధవారం నిర్వహించిన సోషల్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 6,238 మంది విద్యార్థులకు గాను 6,234 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన అభిగౌడ్ బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజామహేంద్ర నాయక్, సీఐ దామోదర్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రవాణా శాఖకు సంబంధించిన అన్ని రకాలుగా విద్యార్థి, యువకులకు, ప్రజలకి అవగాహన కల్పించడంతో పాటు అందరూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆక్సిడెంట్ అయిన వారికి ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు అభికి శుభాకంక్షాలు తెలిపారు.











# భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేయాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3వ తేదీన సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీ.ఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొమురవెల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణలక్ష్మి మాదిరిగా రూ. ఒక లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి రూ 5 లక్షల వరకు ఇవ్వాలన్నారు. కార్మికులకు శాపంగా మారిన తంబు విధానాన్ని రద్దుచేసి, సాంకేతిక లోపాలను సరిచేయాలని, తెలంగాణలోని 33 జిల్లాల్లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది నిర్మాణ కార్మికులైన తాపీ, ఇటుక, రాయి, కంకర సెంట్రింగ్ రాడ్, బెండింగ్, ప్లంబర్, ఎలక్ట్రిషన్, వడ్రంగి, కాంక్రీట్ మిక్సింగ్, పెయింటర్స్ మార్బుల్స్ తదితర పనులు చేసే లక్షలాదిమంది కార్మికులందరినీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి పెన్షన్ తో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బియ్య బాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు కాంగ్రెస్ అండ

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** చేనేత కార్మికులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు గుర్రపు బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రూ.33 కోట్ల రుణమాఫీ, జియో ట్యాగ్ ఉన్న మగ్గానికి రూ.24 వేల ఇన్సెంటివ్ రూపంలో అందిస్తుందని తెలిపారు. గతంలో 57 సంవత్సరాల వరకే చేనేత కార్మికులకు జీవిత బీమా ఉండేదని, ప్రస్తుతం చేనేత వృత్తిలో కొనసాగుతున్న 90 సంవత్సరాల కార్మికులకు కూడా జీవిత బీమా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మచ్చ నరేందర్, మంగళంపెల్లి కృష్ణమూర్తి, బేతి కృష్ణమూర్తి, గణపురం నగేష్, కుడికాల లక్ష్మణ్, రాపెల్లి వెంకటేష్, మామిడాల పాండు, తడ్కపల్లి విటోభా, కొండా హరికృష్ణ, వల్లాల శ్రీనివాస్, గణపురం వెంకటేష్, పాము రమేష్, వేముల రాములు, గోలి శ్రీహరి, గోలి నర్సింహులు, వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ల మాయలో

# కాంగ్రెస్ సర్కార్

**చేర్యాల, మన చౌరాస్తా :** కార్పొరేటు పెట్టుబడిదారుల మాయలో పడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై, ప్రజాస్వామ్య వాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టులు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాన్ని వెంటనే మానుకొని హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని ఈ భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. బుధవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే వదిలివేయాలని ఈ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని కార్పొరేటు శక్తులతో కుమ్ముక్కై దొడ్డి దారిన సొంత లాభాలు పొందే విధంగా వ్యవహరించే విధానం మార్చుకోవాలని ఈ భూముల జోలికొస్తే విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ,వామపక్షాలు ,ప్రతిపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోరని వీరి పట్ల నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తూ అధికార అహంకారంతో పోతే పతనం తప్పదని ఇకనైనా ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని ఈ భూముల జోలికి వెళ్ళవద్దని నిరసన తెలియజేస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీ హరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, కాసెట్టి ఆంజనేయులు, కొంగరి శ్రీధర్, బియ్య సిద్దులు, శనిగరం కిష్టయ్య ,యాడారం బ్రహ్మయ్య, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన నల్ల రామవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించానని తెలిపారు. సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గౌరయపల్లికి చెందిన నరెడ్ల రఘురెడ్డి, నిల చంద్రం, దొంతరబోయిన బాబు, తడూరి అశోక్, మాట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జనగామ, మన చౌరాస్తా :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శమని స్టేషన్ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తనకంటూ ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే గొంతెత్తి మాట్లాడాలని, పెత్తనం చెలాయించే వ్యవస్థను ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి అందించారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం పటిమ మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన జిల్లాలోని రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో పద్మ శ్రీఅవార్డు గ్రహీత సమ్మయ్య, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.





WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812